08ATP27_08ATP27.qxd 01-11-2024 PM 10:35 Page 1



# బడి రుణం తీర్చుకో



విశ్రాంతి ఉపాధ్యాయుడు పర్వతన్న

బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బడి రుణం తీర్చుకో అనే కార్యక్రమం బెలుగుప్ప గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు పర్వతన్న రూ.5వేలను 1963-64కు చెందిన విద్యార్థి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్‌కు అందజేశారు. ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# వికసించిన బ్రహ్మకమలం

బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త



వికసించిన బ్రహ్మకమలం

మండలకేంద్రంలో సన్‌రైజర్స్ కరస్పాండెంట్ ఇంటిలోని పెరటిలో నాలుగు బ్రహ్మకమలాలు వికసించాయని తెలిపారు. 3 సంవత్సరాల క్రితం మొక్క నాటగా రెండో సంవత్సరంలో 12 కమలాలు, ఇంకో సంవత్సరంలో 4 కమలాలు వికసించాయని, వికసించిన కమలాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

# జూదరులు అరెస్టు

బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త



అరెస్టు చేసిన జూదరులను చూపుతున్న పోలీసులు

మండల పరిధిలో రామసాగ్రం గ్రామం శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిని ఎస్ఐ శివ పోలీసు సిబ్బంది పట్టుకుని వారి వద్ద నుంచి 1.50,600 రూపాయలు, 8 బైకులు, 10 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసులు రవి, నాగభూషణ, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి

కనగానపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య

మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య అన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పోతులయ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టం వెంకటేష్, వేపకుంట సుధాకర్, క్లస్టర్ ఇన్‌చార్జులు రాజాకృష్ణ యాదవ్, బిల్లే దామోదర్, యూనిట్ ఇన్‌చార్జులు, ఎలకుంట్ల మాజీ సర్పంచు గరుగు పరమేశప్ప, బూత్ కన్వీనర్లు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు

## - కోతకు గురైన ఆర్ అండ్ బి తారు రోడ్డు



కోతకు గురైన ఆర్ అండ్ బి తారు రోడ్డు

కనగానపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త

గతవారం కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని రెడ్డివారి కుంట చెరువు తెగిపోవడంతో ఆర్ అండ్ బి తారు రోడ్డు మీద ఎక్కువ నీళ్లు ఉధృతంగా రావడంతో తారు రోడ్డు కోతకు గురై దాదాపు 6 అడుగుల లోతు పెద్ద గుంత ఏర్పడింది. ఈ రహదారి మీదుగా రోజుకు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ రోడ్డుపై వాహనాలు ఎదురెదురుగా పోవాలంటే పొరపాటున రోడ్డు పక్కన వాహనం దిగితే పెద్ద గుంతలోకి పడి పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇప్పటికైనా ఆర్ అండ్‌బి ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే రోడ్డు పక్కన కోతకు గురైన గుంతలను పూడ్చాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో పూర్ణానందస్వామి జయంతి వేడుకలు

## -కొనసాగిన అభిషేకాలు, ప్రత్యేక పూజలు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



పూర్ణానందస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

పట్టణంలోని రేణుమాకులపల్లి రోడ్డులోగల భువనేశ్వరి ఆలయంలో పూర్ణానందస్వామి జయంతి వేడుకలు స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఆశ్వీయుజ అమావాస్య శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. స్వామివారి మూలవిరాట్‌కు ఉదయం అభిషేకాలు, అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని అర్చనలు చేయించగా ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గవ్వల సోమశేఖర్, సభ్యులు రమేష్, బసవరాజు, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ



గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్న అధికారులు, టిడిపి నేతలు

బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలకేంద్రంలో వాసవి కన్యకా పరమేశ్వర దేవాలయంలో తహశీల్దారు షర్మిల, గ్యాస్ ఏజెన్సీ అధికారి ఆర్.శ్రీధర్, మండల కన్వీనర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లికార్జున, ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్‌లో దీపంపథకం-2 కింద ఉన్న వారికి ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశామని తెలిపారు. అందులో భాగంగా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్‌లో ఉండే అన్ని పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తారని జిల్లా కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. అనంతరం మండలంలోని తెల్లరేషన్‌కార్డు దారులకి ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీ వారు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లారెడ్డి, హరికృష్ణ, సచివాలయ ఉద్యోగస్తులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష సంయుక్త రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు పొట్టి శ్రీరాములు

## - ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆర్య వైశ్యులు

ధర్మవరం, నవంబర్ 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కాలేజీ సర్కిల్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జూటూరు రమణయ్య, సుదర్శన్ గుప్తాలు మాట్లాడుతూ.. తెలుగు భాషా సంయుక్తరాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగు భాషా సంయుక్త రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్‌గుప్తా, కార్యదర్శి తబ్జుల్ శ్రీనివాసులు, కోశాధికారి పిన్ను అశోక్‌కుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను ప్రసాద్, మాజీ కౌన్సిలర్ అంబటి బద్రీనాథ్, పిఆర్‌ఓ గ్రందే శ్రీనివాసులు, రాజాగోవిందు, గర్రె రమేష్‌బాబు, రేపాకుల రాజశేఖర్, లక్ష్మీనారాయణ, కార్తిక్, ప్రసాద్, ఆర్యవైశ్య వాటి అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాదారులు ఏకగ్రీవంగా ఎన్నికైన మండల అధ్యక్షులు

బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త



ఏకగ్రీవమైన ఎరువుల దుకాణాదారుడు అధ్యక్షులు కె.హేమనాథ్

బెలుగుప్ప మండల కేంద్రంలో 11 ఎరువుల దుకాణాదారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎరువుల దుకాణాదారులు మాట్లాడుతూ.. మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా కె.హేమనాథ్‌ను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.శివశంకర్, ఉపాధ్యక్షులుగా బి.లాల్‌స్వామి, కార్యదర్శిగా రాజేష్, కోశాధికారిగా ధనుంజయ్యను ఏర్పాటు చేసుకున్నారు. మిగతా వారితో సభ్యులను ఏర్పాటు చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవమైన అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎరువుల దుకాణాదారులు, ఫెర్టిలైజర్స్ వారు రైతులకు 20 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నాము. ఇప్పుడు కూడా రబి సీజన్‌లో రైతులకు ఎమ్మార్పి రేటుకే ఎరువులను, లిక్విడ్ మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. మండలంలో లైసెన్సులు లేని వారు అమ్ముతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారికి విజ్ఞప్తి చేశారు.

# పదవీవిరమణ పొందిన ఎస్ఐకి సన్మానం




ఎస్ఐ ఖాసిం దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 01,ప్రభాతవార్త

పెనుకొండ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ పొందిన ఎస్ఐ ఖాసింను జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి వి.రత్న ఘనంగా సత్కరించారు. శుక్రవారం సాయంత్రం ఎస్పి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఎస్ఐ ఖాసిం, దంపతులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరైన ఎస్పి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఎస్ఐ ఖాసిం అంకితభావంతో వ్యవహరించారనికొనియాడారు. ఈ సందర్భంగా ఖాసిం దంపతులకు పూలమాలలు,శాలువలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి ఆర్ల శ్రీనివాసులు, ఎఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, ఎఓ సుజాత, ఆర్ఐలు వలి,మహేష్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు

## -వజ్రకరూరు మండల మహాసభలో జిల్లా కమిటీ సభ్యుడు బాలరంగయ్య



వజ్రకరూరు మండల మహాసభలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బాలరంగయ్య

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బాలరంగయ్య, డివిజినల్ కన్వీనర్ రంగారెడ్డి పిలుపునిచ్చారు. వజ్రకరూరు మండల మహాసభ శుక్రవారం గ్రామంలోని ఒక ఆలయంలో పార్టీ మండల కన్వీనర్ విరుపాక్షి అధ్యక్షతన జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధు, సుధాకర్, చాబాల సుధాకర్, చంద్ర, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి మృతికి కన్వీనర్ శ్రీరాములు సంతాపం

బ్రహ్మసముద్రం, నవంబర్ 1 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం బైరవానితిప్ప గ్రామానికి చెందిన వడ్డే రాజన్న పద్మక్క దంపతుల కుమార్తె వి.లక్ష్మి గత కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్ సంబంధిత సమస్యతో బాధపడుతూ.. బెంగుళూరు నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, స్థానిక టిడిపి నాయకులతో కలిసి లక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మి అంత్యక్రియలు కోసం కన్వీనర్ శ్రీరాములు రూ.10వేలు, శెట్టూరు మండలం మంగంపల్లి కుబేరి యాదవ్ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.

# కన్నడ భాషకు అధిక ప్రాధాన్యతను ఇవ్వండి

## - ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

పావగడ, నవంబర్ 1 ప్రభాతవార్త



వివిధ రంగాలలలో చేసిన సేవలను గుర్తించి కన్నడ రాజ్యోత్సవ ప్రశస్తిలను పొందిన దృశ్యం

పావగడ తాలూకాకు ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉందని కన్నడ భాషకు అధికప్రాధాన్యత నివ్వాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ తెలిపారు. శుక్రవారం పావగడ పట్టణంలోని మహాత్మాగాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన 69వ కన్నడ రాజ్యోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. పావగడ తాలూక ఆంధ్ర సరిహద్దులో ఉన్నప్పటికీ కన్నడ భాష ఇప్పుడిప్పుడే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని సంతోషకరమైన విషయంగా పేర్కొన్నారు. కర్ణాటకలోని కన్నడ సంస్థల్లో కర్ణాటక వాసులకు అధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఐదు గ్యారెంటీలను కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు గ్యారెంటీలను నిలిపివేస్తారని తప్పుడు ప్రచారంచేయడం సరికాదన్నారు. వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి కన్నడ రాజ్యోత్సవ ప్రశస్తిలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పావగడ మున్సిపాలిటీ అధ్యక్షుడు పిహెచ్ రాజేష్, తహశీల్దారు వరదరాజు, ఈఈఓ జానకి రామ్, బిఇఓ ఇంద్రాణమ్మ, ఎఇఇ సురేష్, కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కట్టా నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి

అమరాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఎంహెచ్‌ఎం

మండలంలోని అమరాపురం, హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒపి, ఇతర రికార్డులను ఆమె తనిఖీ చేశారు. అదేవిధంగా సిబ్బంది హాజరుతో పాటు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికివచ్చే రోగులపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుని వైద్య సేవలు అందించాలని ఆమె డాక్టర్లకు సూచించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భార్గవ్, జయకుమార్, అంబరీష్, ఎంపిహెచ్ఎ ఉమాపతి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరవకొండలో పోలీసుల క్యాండిళ్ల ప్రదర్శన

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



క్యాండిళ్లతో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

పోలీస్ అమర వీరు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని యుపీఎస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఉరవకొండ పట్టణంలో క్యాండిళ్ల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌వద్ద నుండి క్యాండిళ్లతో క్లాక్‌టవర్ కూడళివరకు భారీప్రదర్శన నిర్వ హించారు. ఈసందర్భంగా సీఐసురేష్‌బాబుమాట్లాడుతూ ప్రజలు నిబ్బరం గా, ప్రశాంతంగా జీవించడానికి పోలీసులు పగలు, రాత్రి కష్టపడి శాంతి భద్రతలను పరిరక్షిస్తుంటారని ఎంతో మంది విధి నిర్వహణలో అమరుల య్యారని వారి సేవలను గుర్తించుకోవడం మన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్ర మంలో పోలీసు సిబ్బంఇతోపాటు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించండి

## -కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు విన్నవించిన ఆర్ఎస్‌యూ, జీవీఎస్ఎస్

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్లను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను ఆర్ఎస్‌యూ, జీవీఎస్ఎస్ విద్యార్థి సంఘాల నాయకులు విన్నవించారు. కలెక్టర్ శుక్రవారం ఉరవకొండకు రాగా స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రతి సంక్షేమ వసతిగృహంలోనూ తాగునీరు, టాయిలెట్లు సరిగ్గాలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం కూడా కరువైందన్నారు. వార్డెన్లు హాస్టళ్లకు సక్రమంగా రావడంలేదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే పురుషోత్తం పాల్గొన్నారు.

# కన్నుల పండువగా దీపావళి పర్వదిన వేడుకలు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



ప్రత్యేక పూజలందుకున్న మహాలక్ష్మి అమ్మవారు

ఉరవకొండ ప్రాంతంలో గురు, శుక్రవారాల్లో దిపావళి పండగ సంబరాలు కన్నుల పండువగా కొనసాగాయి. గృహాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో శ్రీ మహాలక్ష్మి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంతో ఓర్పు, నేర్పులతో లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహాలను అలంకరించి అమ్మవారికి పూజలను సాగించారు. కొత్త కరెన్సీ నోట్లను అమ్మవారి ఎదుట నివేదించి తమ వ్యాపార పద్దుల పుస్తకాలను పూజకు ఉంచి తమ ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటూ పూజలు సాగించి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. పట్టణంలోని రామలింగచౌడేశ్వరీ, సుంకలమ్మ, కన్యకాపరమేశ్వరీ, ఉరగాద్రి చౌడేశ్వరి, దుర్గాభవాణి, ఈశ్వరమ్మ, జగదీశ్వరమ్మ బూదగవి మారెమ్మ, వెలిగొండ భగళాముఖి అమ్మవారి ఆలయాలతోపాటు మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగగా వందలాది మంది భక్తులు అమ్మవార్ల దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని మంత్రముగ్ధులయ్యారు.

# తెల్లవారుజాము నుండే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## -అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన టీడీపీ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



అందబ్కేదర్ నగర్‌లో అధికారులతో కలిసి పింఛన్ల పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం తెల్లవారు జాము నుండే ప్రారంభమైంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అధికా రులతోపాటు స్థాని క టీడీపీ నాయకులు లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్ పోలింగ్ బూత్ నంబర్ 119 పరిధిలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ బాషాతో కలిసి టీడీపీ నాయకులు, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు రామాంజినేయులు, వరప్రసాద్, చిన్నమాదుల రామకృష్ణ, రవివర్మ, వీరేష్‌బాబు తదితరులు ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లను పంపిణీ చేశారు.

# గిరిజన స్టూడెంట్స్ మధ్య దివాళి వేడుకల్లో గోరంట్ల పోలీసులు

## - టపాసులు అందచేసి దివాళి సంబరాల్లో పాల్గొన్న గోరంట్ల సిఐ, సిబ్బంది

గోరంట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త



విద్యార్థులకు టపాసులు అందచేస్తున్న సిఐ



సంబరాల్లో పాల్గొన్న పోలీసులు

గురుకుల పాఠశాలలో చదువుకుంటూ తల్లిదండ్రుల ప్రేమకు దూరమై దీపావళి సంబరాలను జరుపుకోలేక పోతున్నామని బాధపడే ఆ గిరిజన విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రేమ కనబడే విధంగా గోరంట్ల పోలీసులు వారిపై ప్రేమ చూపుతూ దీపావళి సంబరాల్లో పాల్గొనడంతో ఆ విద్యార్థుల కన్నుల్లో దీపావళి కాంతులు విరభూసాయి, ఈ వేడుకుల సిఐ శేఖర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా సిఐ తన సిబ్బందితో పాఠశాలకు చేరుకుని విద్యార్థులకు టపాసులు అందచేసి విద్యార్థులతో కలిసి బాణసంచా పేల్చి తల్లిదండ్రుల ప్రేమను పంచి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బెస్ట్‌లో బెస్ట్‌గా ఆంధ్ర రాష్ట్ర ఆవరణ దినోత్సవ వేడుకలు

గోరంట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవరణ దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞానం, ఐక్యత ప్రాముఖ్యతను తెలుపుతూ దీపాలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఆవతరణ కోసంనఆయన చేసిన సేవలను కొనియాడుతూ అందరిని ఆకట్టుకునే విధంగా మా తెలుగుతల్లికి మల్లెపూదండ పాటను విద్యార్థులు పాడి అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్, డీన్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



యూనివర్సిటీలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## విద్యార్దులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేసిన పూర్వవిద్యార్ధి

బత్తలపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త



మెటీరియల్‌ను అందుకున్న విద్యార్దులతో ఉపాధ్యాయులు

మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలోని విద్యార్దులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్ధి స్పోర్ట్స్ మెటీరియల్, పరీక్ష మెటీరియల్‌ను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. శుక్రవారం గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్ధి 2006నుండి 2007లో పాఠశాలలో విధ్యనుఅభ్యశించిన సాఫ్ట్‌వేర్‌ఇంజనీర్ ప్రవీణ్‌కుమార్ విద్యార్దులకు స్పోర్ట్ మెటీరియల్, 8వ తరగతి విద్యార్దులకు ఎన్ఎంఎంఎస్ పరీక్ష మెటీరియల్‌ను అందజేసినట్లు ప్రదానోపాధ్యాయులు వెంకటనాయుడు తెలిపారు. విద్యార్దులకు ఉపయోగకరమైనమెటీరియల్‌ను అందజేసిన ప్రవీణ్ కుమార్‌ను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు అభినంఇంచారు.

## కుటంభకలహాలతో భార్య,భర్తలు ఆత్మహత్యాయత్నం

బత్తలపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో కుటుంభకలహాలతో భార్యా,భర్తలు ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గుజ్జల శ్రీరాములు, అశ్వనీలు భార్యాభర్తలు. వీరు వ్యవసాయంతో పాటు కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు కాగా శ్రీరాములు మధ్యంకు బానిసయ్యాడు. బుధవారం రాత్రి భార్య గొడవకు దిగడంతో ఇరువురు గొడవపడ్డారు. దీంతో మనస్థాపం చెందిన భార్య అశ్విని పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా, శ్రీరాములు ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ఇది గమనించిన పిల్లలు చుట్టుపక్కల వారికి సమాచారమివ్వడంతో వారు వచ్చి ఇరువురిని బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇరువురూ ప్రాణాపాయం నుండి బయటపడినట్లు బంధువులు తెలిపారు. ఈఘటనపై ఎటువంటి ఫిర్యాదు లేనందువలన కేసునమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

## టిటిడి మెంబర్‌గా ఎంపికైన ఎమ్మెల్యేకు ఘన సన్మానం

అగళి, నవంబర్ 1 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు పనితీరును అతని సేవా భావాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు కూటమి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాన్ బిజెపి నాయకులు మంత్రి నారాలోకేష్ సహకారంతో దేశంలోనే పెద్ద హిందూ దార్మిక సంస్థ అయిన టిటిడి సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేయడంతోపాటు శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్.రాజును ఘనంగా సన్మానించారు. జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి జయరామ్, నాయకులు శివప్ప, రవికుమార్, తిప్పేస్వామి, శివన్న తదితరులు ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించారు. జడ్పిటిసి ఉమేష్ ప్రత్యేకంగా ధర్మస్థల రంగనాథస్వామి ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు ఇచ్చారు.

## గుంతలమయమైన రోడ్డు

అగళి, నవంబర్ 1 ప్రభాతవార్త



గుంతలు పడిన రోడ్డు దృశ్యం

అగళి నుంచి ఆదర్శ పాఠశాల మీదుగా వెళ్లే రోడ్డుపై కెజిబివి పాఠశాల వద్ద పెద్ద గుంత పడటంతో ద్విచక్ర వాహన చోదకులు, ఆటోలు, టాటా ఏసీలు నడుపు వారు ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహన దారులు అతి వేగంతో వచ్చి గుంతలో వాహనాలు దిగినప్పుడు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. పెద్ద ఎత్తున గుంత పడటంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రోడ్డుపై పడిన గుంతను పూడ్చాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## నేడు సర్వ సభ్య సమావేశం

అగళి, నవంబర్ 1 ప్రభాతవార్త

అగళి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ యాదవేంద్ర తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు జడ్పిటిసి, ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కావాలని కోరారు. గత మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి, సమస్యలపైన సమావేశంలో చర్చ జరుగుతుంది.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

-వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



మెడల్స్ సాధించిన విద్యార్థులతో హెచ్ఎం, పీడీ



జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని బి.అఖిల

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబర్చి బంగారు, రజత పతకాలను సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఫిజికల్ డైరెక్టర్ మారుతీప్రసాద్, కిరణ్ శుక్రవారం తెలిపారు. ఈనెల 5 నుండి 7 వరకు గుంటూరు జిల్లా వినుకొండలో జరిగిన ఏపీ స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ అండర్-17 బాలికల విభాగంలో పాఠశాలకు చందిన బి.అఖిల, వి.రూప అనే విద్యార్థినులు పాల్గొని సిల్వర్ మెడల్ ్స సాధించారన్నారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన బి.అఖిల జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 26 నుంచి 30 వరకు శ్రీనగర్‌లో జమ్మూ కాశ్మీర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆమె పాల్గొనబోతోందన్నారు. గతనెల 8 నుండి 9 వరకు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 సెపక్ తక్రా పోటీల్లో అనంతపురం జిల్లా జట్టులో పాల్గొని ప్రతిభ కనబర్చిన ఎస్.అమృత బంగారు పతకాన్ని సాధించిందన్నారు. గతనెల 28, 29 తేదీల్లో కొనసీమ జిల్లా కలికిపురంలో అండర్-17 బాడ్మింటన్ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో హిమబిందు, విజయలక్ష్మి జిల్లా జట్టుకు ప్రాతినిద్యం వహించి మొదటిసారి సిల్వర్ మెడల్ సాధించారన్నారు. అండర్-14 స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు గతనెల 25 నుంచి 27 వరకు సత్యసాయి జిల్లా హిందూపురంలో జరుగగా అందులో సి.శాంతి, బి.వంశీ అనే విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారన్నారు. ఈ ఏడాది 16 మంది విద్యార్థులు స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఏడుగురు మెడల్స్ సాధించారని వారు వివరించారు.

# ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటాలి

-జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ -ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిక కలెక్టర్








ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎన్‌సీసీ విద్యార్థులతో కలెక్టర్

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

జిల్లాలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని తద్వారా పచ్చదనం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం డ్వామా ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూషన్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లా అంతా పచ్చదనం తీసుకురావాలని, నాటిన మొక్కలను సంరక్షించాలనాకనరు. జిల్లాలో మొక్కల పెంపకంలో టెక్నికల్ అసిస్టెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో ఎవరు బాగా పనిచేస్తారో వారిని కలెక్టరేట్‌కు రప్పించి ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆవరణంలో గత జూలై నెలలో వేసిన ప్లాంటేషన్‌ను కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల అమలు, ఎంత మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి, కళాశాలలో ఏఏ సబ్జెక్టులను బోధిస్తున్నారు, ఎంత మంది విద్యార్థులున్నారు, ఎక్కడెక్కడి నుండి విద్యార్థులు కళాశాలకు వస్తారన్న విషయాలను కలెక్టర్ ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీమ్‌భాష, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, డ్వామా ఏపీడీ శైలజ, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ రవిప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మస్తానయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు చిన్నహోతూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు

-ఆర్.వీణ, సి.అనీత, ఆర్.భార్గవిలను అభినందించిన హెచ్ఎం, పీడీ

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఆర్.వీణ, సి.అనీత, ఆర్.భార్గవి

వజ్రకరూరు మండల పరిధిలోని చిన్నహోతూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.వీణ (7వ తరగతి), సి.అనీత (8వ తరగతి), ఆర్.భార్గవి (9వ తరగతి) ఏపీ స్కూల్ గేమ్స్ ఖోఖో అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బి.ఎల్.ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. వీరు ఈనెల 7,8,9 తేదీల్లో గుంటూరు జిల్లా కారంపూడిలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారన్నారు. అండర్-14 బాలికల ఖోఖో జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులను హెచ్ఎం, పీడీలతోపాటు రెండు గ్రామాల సర్పంచులు విజయ్,సురేంద్ర, ఉపాధ్యాయులు నాగరాజు,మస్తాన్,మునీంద్ర, నారాయణ స్వామి, మల్లికార్జున, కృష్ణ, రజనీకుమారి, సుబోస్ అభిందించారు.

## ఉపాధి పనుల్లో అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించండి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు విన్నవించిన సీపీఎం నాయకులు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పథకం పనుల్లో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని సమగ్ర విచారణ జరిపి బాధ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ విన్నవించారు. కలెక్టర్ శుక్రవారం ఉరవకొండకు రాగా స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గత నెల 22న జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందాలు మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో 79 లక్షల రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని తేల్చగా డ్వామా అధికారులు కేవలం 9 లక్షల రూపాయలు మాత్రమే రికవరీకు ఆదేశించి ఇప్పటి వరకు ఒక్కపైసా కూడా రికవరీ చేయలేదన్నారు. పనులు చేయకపోయినా చేసిననట్లు బోగస్ రికార్డులు సృషి ంచి, బోగస్ కూలీల పేర్లతో లక్షలాది రూపాయలు దోచుకున్నారని సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదుచేసి ఉద్యోగాల నుంచి తొలగించి దిగమింగిన సొమ్మును రికవరీ చేయాలని విన్నవించారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ కార్యాలయాలను మండల కాంప్లెక్స్ ఆవరణంలో ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆయా కార్యాలయాలు ఎక్కడో, ఎవరికీ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు శీనప్ప, సీపీఐ నాయకులు చెన్నరాయుడు తదితరులు ఉన్నారు.

## 12 లీటర్ల అక్రమ సారా స్వాధీనం - ఇద్దరు అరెస్ట్

గుత్తి, నవంబర్ 1 ప్రభాతవార్త



సారా స్వాధీనం చేసుకున్న దృశ్యం

గుత్తి అర్బన్ సర్కిల్ పరిధిలోని బేతాపల్లి శివారులో దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి అక్రమ సారా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా సారా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు జరిపి నాగరాజు, సూరి అనే నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 12 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ సురేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

గుత్తి, నవంబర్ 1 ప్రభాతవార్త



దుకాణాల వద్ద రక్షణ చర్యలు పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గురువారం దీపావళి వేడుకలనున ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఇంటింటా మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగించారు. అదేవిధంగా శ్రీలక్ష్మీపూజ గావించారు. పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఎంఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల వద్ద రక్షణ చర్యలను కమీషనర్ జబ్బార్‌మియా పరిశీలించారు. ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ పండుగను నిర్వహించుకోవాలని ఆయన తెలియచేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

పుట్టపర్తి రూరల్ నవంబర్ 01 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు పుట్టపర్తిలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఆ పార్టీ ఉపాధ్యాక్షుడు కోట సత్య నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం ఆమె వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కోట సత్యం మాట్లాడుతూ తన చివరి రక్తపు బొట్టు వరకు దేశానికి సేవలు అందించారని జన రంజక పాలనతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గూడు కట్టుకున్నారన్నారు.పాలన అంటే ఇందిరమ్మ రాజ్యంలో ఉండాలన్నంతగా గుర్తింపు పొందిన గొప్ప నాయకురాలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ,రహమతుల్లా,మల్లికార్జున,షేక్ ఆలం నవాజ్, మహేంద్ర,అడ్వకేట్ చంద్రశేఖర్, నరసన్న, రామచంద్ర, జిలాని, మస్తాన్, కృష్ణయ్య,మహిళా నాయకురాలు సువర్ణ తదితరులు పాల్గొన్నారు,

## ట్రాన్స్‌జెండర్లకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు

గుత్తి, నవంబర్ 1 ప్రభాతవార్త



బాధితులతో మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి పట్టణానికి చెందిన పలువురు ట్రాన్స్ జెండర్లు తమకు ప్రాణహాని వుందని గుత్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడమైంది. వివరాలు ఇలా వున్నాయి. గుత్తి పట్టణానికి చెందిన రేష్మి అలియాస్ నాగరాజు వారి వ్యక్తులైన నెల్లూరు హాసిని, మహేశ్వరి అనే వ్యక్తులతో కలిసి ఇదే పట్టణానికి చెందిన సాయి నిత్యహాసీ, సుప్రియ, జున్ను, కౌసల్య, గాయత్రి అనే ట్రాన్స్‌జెండర్లు తమ గ్రూప్‌లో చేరాలని భిక్షాటన చేసిన సొమ్మును తమకు ఇవ్వాలని లేదంటే అందరిని చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. రాత్రి సమయంలో ఫోన్లు చేసి అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తున్నారని వారు ఏ సమయంలో వస్తారో తెలియక ప్రాణ భయంతో ఊరు వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. రేష్మి, హాసిని, మహేశ్వరి అనే వ్యక్తుల నుండి తమ ప్రాణహాని వుందని తమ ప్రాణాలను వారి బారి నుండి కాపాడాలని పోలీసుస్టేషన్‌లో విన్నవించుకున్నారు.

## ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం



ఆసుపత్రి కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపిపి ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ రామారావు, మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, డాక్టర్ అంబరీష్, వైస్ఎంపిపి కృష్ణమూర్తి, జెడ్‌పిటిసి స్వారక్క నరసింహమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధిపై కమిటీ సభ్యులు చర్చించారు. ముఖ్యంగా ఆసుపత్రి ఆవరణలో శుభ్రపర్చడంతో పాటు వచ్చే రోగులకు మినరల్‌వాటర్ అందించాలనే దానిపై కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో వున్న పిచ్చి మొక్కలను తొలగింపు తదితర అంశాలపై చర్చించారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

గుంతకల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. రెగ్యులర్ కార్మికుల డిఎ, అరియర్స్ కొన్నేళ్లుగా సస్పెండ్ అకౌంట్‌లో ఉంటుందని చెబుతున్నారే కానీ రికార్డులను చూపడంలేదన్నారు. 42 మంది డైలీవేజ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఏపిజిఎల్ఐలో డబ్బులు పట్టుకున్నారని రిటైర్డ్ అయిన కార్మికులకు ఇంతవరకు బాండ్లు గాని, డబ్బులు గాని ఇవ్వలేదన్నారు. రెండేళ్లుగా బకాయి వున్న యూనిఫాం, చీరలు, కొబ్బరినూనె, చెప్పులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 11 నెలలుగా జీతాలు అందక క్లాప్ డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి వారికి జీతాలు అందేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్నకొండయ్య, నరసయ్య, వీరభద్రస్వామి, కసాపురం రమేష్, జగదీష్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.




ధర్నా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

## శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీ హోమం

గుంతకల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

దీపావళి పండుగను పురస్కరించుకుని స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం గణపతిపూజ, మహాలక్ష్మీ హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమగుండంలో తామరపుష్పాలు సమర్పించారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం హాజరైన భక్తులకు అక్షయపాత్రలో తీర్థప్రసాదాలు అందచేసి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిని సన్మానం చేసిన దళిత సంఘం నాయకులు

అమరాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త



ఎంపిపిని సన్మానిస్తున్న దృశ్యం

అమరాపురం మండల పరిషత్ అధ్యక్షుడు కెంకెర ఈరన్నను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం వద్ద మండల దళిత నాయకులు ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ఎంపిపి జన్మదిన వేడుకలు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ దళిత సంఘం నాయకులు నారాయణ, పేలుబండ ప్రసాద్, పిఆర్ నరసింహమూర్తి, జెకె మూర్తి, వైస్ఎంపిపి కృష్ణమూర్తి, కెంచప్ప, ఆటో తిప్పయ్య, అమరాపురం నరసింహమూర్తి, సురేష్, దేవరాజ్, ఆలదపల్లి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు టిడిపి అండటా ఉంటుంది

- టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ

గుత్తి, నవంబర్ 1 ప్రభాతవార్త



టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ నారాయణ మాట్లాడుతున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అధిష్టానం ఎల్లప్పుదూ అండగా వుంటుందని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా వుంటుందన్నారు. అదేవిధంగా వారికి ఎన్‌టిఆర్ ట్రస్ట్ తరుపున ఉచిత విద్య, జీవిత బీమా తదితర సౌకర్యాలు పార్టీ కల్పిస్తుందన్నారు. అధిష్టానం నిర్ణయించిన లక్ష్యం కంటే అధికంగా సభ్యత్వ నమోదు చేస్తామని ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు ఎంకె చౌదరి, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, సత్యనారాయణగౌడ్, సుంకన్న, జిలాన్, ప్రతాప్, చికెన్ శీనా, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గుత్తిఆర్ఎస్‌లో న్యాయవాది సోమశేఖర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.

## ఆవోపా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకు నివాళులు

గోరంట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న ఆవోపా సభ్యులు

ఆంధ్రరాష్ట్ర ఆవరణ దినోత్సవం సందర్భంగా ఆవోపా ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా కమిటీ సభ్యులు సుకుమార్‌గుప్తా, శబరీష్, బైసాని సురేష్, రవితేజ, టీచర్ రమేష్, బాలాజీ, మిథిలేష్, గ్యాస్ రాము, సురేంద్ర, చిమిరాల శ్రీనివాసులు, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## కెంపుల విద్యాసంస్థలో ఇంటర్ విద్యార్థులకు వెల్కం పార్టీ

గోరంట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త



వెల్కమ్ పార్టీలో పాల్గొన్న విద్యార్థులు

పట్టణంలోని ఎస్ఎవిఎస్ జూనియర్ కళాశాల, ఏఎస్‌కె డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాంగణంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వెల్కమ్ పలికే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కెంపుల లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఇంటర్ కీలకమైన పునాది అని మీ భవిష్యత్తును మార్చే దిక్సూచి అని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో విద్యార్థులు సోదర భావంతో మెలగాలని ర్యాగింగ్‌కు దూరంగా వుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటలు, సభ్యత సంస్కారం అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అగిశం రంగనాథ్, అధ్యాపకులు రమేష్, రామాంజినేయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాదీనం

డి.హీరేహాళ్, నవంబర్ 01 ప్రభాతవార్త:

మండలంలోని దొడగట్ట గ్రామానికి చెందిన వన్నూరుస్వామి అనే వ్యక్తి కర్ణాటక నుండి అక్రమంగా మద్యంను తీసుకువస్తున్నాడన్న సమాచారం రావడతో ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి అతన్ని తనిఖీలు నిర్వహించి కర్ణాటక మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కర్ణాటక నుండి అక్రమంగా వన్నూరుస్వామి 20(90ఎంఎల్)టెట్రా ప్యాకేట్లను తీసుకువస్తుండగా హీర్ధేహాళ్ గ్రామ సమీపాన అతన్నిపట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

